# పాఠం 1: ఓ మహా సాహసం

**పాఠ్య సారాంశం:**
దావీదును సింహము మరియు ఎలుగుబంటి నుండి రక్షించి దేవుడు అతనికి నమ్మకత్వమును చూపాడు. ఫిలిష్తీయుల నుండి కూడా దేవుడు అతనిని విడిపిస్తాడని దావీదు నమ్మాడు. దేవుని మీద దావీదు కలిగియుండిన విశ్వాసము కారణంగా, గొల్యాతుతో పోరాడుటకు దావీదు వెనుకాడలేదు. నిదానముగా, దేవునియందు మన విశ్వాసము పెరుగుతుంది. దావీదువలెనే, మనము కూడా దేవుని మీద ఆయన ప్రణాళికల మీద నమ్మికయుంచినప్పుడు, మన విశ్వాసము బహుగా పెరుగుతుంది.

**ముఖ్య అంశము:**
దేవుడు ఎల్లప్పుడూ నమ్మదగినవాడు.

**పాఠ్య లక్ష్యములు:**
* దావీదుకు దేవునియందున్నవిశ్వాసము ఎలా ఎదిగినదో పిల్లలు చర్చిస్తారు.
* వయస్సుతో నిమిత్తము లేకుండా, ఆయనయందు నమ్మికయుంచువారిని దేవుడు వాడుకుంటాడని పిల్లలు గుర్తిస్తారు.

**బైబిలు భాగము:**
1 సమూయేలు 17

**ముఖ్య వచనము:**
**నీ యౌవ్వనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. 1 తిమోతి 4:12**

**అవసరమైన వస్తువులు:**
* బైబిలు
* సూపర్‌బుక్ ఎపిసోడ్: #106
* కళ్లకుగంతలు



## ఆరంభం *(సుమారుగా 5 నిమిషాలు)*

మీరు వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. మనము దేవుని గూర్చి నేర్చుకొనుచు మంచి సమయాన్ని గడుపుదాము. నేడు, సూపర్‌బుక్ అనే షో నుండి ఒక బైబిలు కథ యొక్క ప్రదర్శనను మనము చూద్దాము. మనము క్రిస్, జాయ్ అను ఇద్దరు పిల్లలను, మరియు వారి స్నేహితుడైన గిజ్మో అనే రోబోను కలుద్దాము. వారు సూపర్‌బుక్ అనే ఒక విశేషమైన పుస్తకము ద్వారా మనకు ఒకప్పుడు నివసించిన దావీదు అనే ఒక బాలుని గూర్చి నేర్పిస్తారు. దావీదు గొప్ప విశ్వాసము కలిగియుండేవాడు.

విశ్వాసము అంటే దేవుని మరియు ఆయన వాగ్దానములను నమ్మటం. విశ్వాసము మనము చూడని వాటిని గూర్చి కూడా మనకు నిరీక్షణను కలిగిస్తుంది! దేవునిలో దావీదుకున్న విశ్వాసము గొప్పది. దేవునియందు మరియు ఆయన నమ్మకత్వమునందు ఈ నమ్మిక గొప్ప జయమును పొందుటలో దావీదుకు ఎలా సహాయము చేసిందో చూద్దాము!

ఆరంభించుటకు ముందు, మన ముఖ్య అంశమును ఒకసారి కలిసి చెబుదాము.

## ముఖ్య అంశము

కదలికలతో ముఖ్య అంశమును పరీక్షించుచుండగా నన్ను వెంబడించండి:

**దేవుడు** *(ఆకాశము వైపుకు మీ చేతులు పైకెత్తండి.)*
**ఎల్లప్పుడూ** *(ఒక చేతితో గాలిలో పెద్ద వృత్తములను గియ్యండి.)*
**నమ్మదగినవాడు** *(మీ చేతులను ఛాతి మీదకు లాగి గుండె మీద పెట్టుకోండి.)*

ముఖ్య అంశమును అనేకసార్లు పునరావృతపరచండి. తరువాత ముందుకు కొనసాగండి.
మంచిది! సూపర్‌బుక్ ఎపిసోడ్ ను ఇప్పుడు చూద్దాము. దేవుడు దావీదుకు నమ్మకముగా ఉన్న రెండు మార్గములను చూడండి.

## సూపర్‌బుక్ ఎపిసోడ్ #106 ను చూపించండి *(సుమారుగా 30 నిమిషాలు)*

వావ్! తన జీవితము యొక్క అనేక భాగాలలో దావీదు దేవుని యొక్క నమ్మకత్వమును చూశాడు. దేవుని నమ్మకత్వమునందు విశ్వసించుట శూరుడైన గొల్యాతును ఎదుర్కొనుటలో దావీదుకు సహాయపడింది.

## చర్చ & ముఖ్యవచనము *(సుమారుగా 10 నిమిషాలు)*

మిమ్మును ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మీ ప్రక్కన ఉన్నవారితో కొన్నినిమిషాలపాటు దీనిని గూర్చి చర్చించండి.

**ప్రశ్న #1:** దావీదు గొల్యాతును ఎదుర్కొనుటలో సింహం మరియు ఎలుగుబంటి ఏ విధంగా సహాయపడ్డాయని మీరనుకొనుచున్నారు?
**సాధ్యమైన జవాబులు:** సింహము మరియు ఎలుగుబంటి నుండి దేవుడు దావీదును రక్షించుట దేవుని మీద దావీదుకున్న విశ్వాసమును బలపరచింది. తన శత్రువులను ఓడించుటలో దేవుడు ఇంతకు ముందు సహాయం చేశాడు కాబట్టి గొల్యాతు నుండి కూడా దేవుడు తనను రక్షిస్తాడని దావీదుకు తెలుసు. దేవుడు మరలా తనకు సహాయం చేస్తాడని అతడు నమ్మాడు.
మంచి జవాబులు.

నేను మరొక ప్రశ్న అడగాలనుకొనుచున్నాను. మీ ప్రక్కనున్న వారితో కొన్ని నిమిషాలు దీనిని చర్చించండి.

**ప్రశ్న #2:** ఈ ఎపిసోడ్ లో దావీదు దేవుని ఎలా మహిమపరచాడు?
**సాధ్యమైన జవాబులు:** పాట ద్వారా అతడు దేవుని స్తుతించాడు. తాను పొందిన జయముల ఘనతను దావీదు దేవునికిచ్చాడు. దావీదు దేవునికి తన జీవితమును అర్పించి ఆయనను నమ్మాడు.

మీ సంభాషణలను మీలో ఎవరైనా పంచుకోవాలనుకుంటున్నారా? *(కొన్ని జవాబులను విని వాటికి స్పందించండి.)* కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చూద్దాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*
మన సూపర్‌బుక్ కథలో చాలా మంది దావీదు చిన్నవాడు కాబట్టి అతనిని చిన్నచూపు చూశారు. ముఖ్యముగా గొల్యాతు. ఇశ్రాయేలీయులు అంత చిన్నవానిని పంపినందుకు అతడు అవమానపడ్డాడు. అతడు దావీదును మరియు అతని ఒడిసెలిని ఎగతాళి చేశాడు. కాని దావీదు శూరుని చంపాడు కాబట్టి అవి ఏవియు పనిచేయలేదు.

మీరు చిన్నవారు కాబట్టి మీ విశ్వాసము చిన్నదిగా ఉండవలసిన పనిలేదు. క్రొత్త నిబంధనలోని కొన్ని పుస్తకములకు రచయితయైన పౌలు యౌవనుడైన తిమోతికి వ్రాసిన ఒక వచనమును బైబిలులో నుండి మీకు చదివి వినిపిస్తాను. పౌలు ఇలా అన్నాడు,

*మీ బైబిలును తెరచి ముఖ్య వచనమును పంచుటకు సిద్ధముగా ఉండండి.*

**నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము.** 1 తిమోతి 4:12

*ముఖ్య వచనమును పిల్లలు కొన్నిసార్లు వల్లించిన తరువాత ముందుకు కొనసాగండి.*

## అభ్యాసిక పాఠము & ముగింపు *(సుమారుగా 15 నిమిషాలు)*

ఏమి జరుగుతుందో మీరు చూడకపోయినా లేక మీకు తెలియకపోయినా, మీరు నమ్ముదాని ద్వారా మరియు కార్యము చేయుటకు తలపెట్టుట ద్వారా దేవునియందు మీ విశ్వాసమును వ్యక్తపరుస్తారు. దేవుడు తనతో ఉంటాడని మరియు తనను రక్షిస్తాడని దావీదు నమ్మాడు. శూరుని ఎదురించుట ద్వారా దావీదు తన విశ్వాసమును కార్యరూపంలో పెట్టాడు. తాను గొల్యాతుతో పోరాడునప్పుడు దేవుడు అతనితో నిలిచియుంటాడని కూడా దావీదు సౌలుకు చెప్పాడు. దేవుడు ఎల్లప్పుడూ నమ్మదగినవాడని దావీదు ఎరిగియుండెను, మరియు ఇతరుల సందేహములు అతని విశ్వాసమును మార్చుటకు అతడు తావియ్యలేదు. అయితే, దావీదు గొప్ప విశ్వాసముతో పుట్టలేదు. తన జీవితములో దేవుని నమ్మకత్వమును దావీదు చూచుచుండగా, దేవునిలో అతడు కలిగియుండిన విశ్వాసము బలపడింది. నా ఉద్దేశము ఏమిటో మీకు చూపిస్తాను. నా యందు నమ్మకమున్న ఒక వాలంటీర్ నాకు కావాలి.

*వాలంటీర్ గా ఉండుటకు ఒక చిన్న బిడ్డను ఎంచుకోండి. అతనిని/ఆమెను మీ యొద్దకు పిలవండి. ఆ చిన్న బిడ్డ మీ చేతులలోనికి వాలడానికి కావలసినంత స్థలం ఉండేట్లు చూసుకోండి.*

నీ పేరేమిటి? *(ఆ చిన్న బిడ్డ గుంపుకు పేరు చెప్పే అవకాశం ఇవ్వండి.)* ఈ కార్యము కొరకు, నీవు నన్ను నమ్మవలసియున్నది. నీవు నన్ను నమ్ముచున్నావా? *(చిన్నబిడ్డను జవాబివ్వనివ్వండి.)* సరే, ఇప్పుడు నువ్వు ఇది చెయ్యాలి: నీవు వెనుకకు తిరిగి, "పడిపో!" అని నేను అనిన వెంటనే ఏమి చూడకుండా వెనకకు పడిపోవాలి. నీవు దీనిని చేయగలవా? *(జవాబిచ్చుటకు చిన్న బిడ్డకు అవకాశం ఇవ్వండి. వారు ఇలా చేయుటకు ఇష్టపడకపోతే, మరొకరిని ఎంచుకోండి.)*
చిన్నబిడ్డను వెనుకకు తిరగమని చెప్పండి. ఆ బిడ్డకు దగ్గరగా నిలబడండి.

సరే, పడిపో!

*ఆ చిన్న బిడ్డ దూరముగా పడిపోకూడదు. అతనిని/ఆమెను నీవు వెంటనే పట్టుకోవాలి.*

అదుగో చూడు, నిన్ను పట్టుకొనుటకు నేనున్నాను కదా. ఈ సారి నీవు ఇంకా దూరం పడాలి సరేనా, కాని నేను నిన్ను పట్టుకుంటాను. సిద్ధంగా ఉన్నావా?

*ఇంతకు ముందుకంటే దూరముగా వారు పడేటట్లు ఆ చిన్నబిడ్డకు కొంచెం దూరంగా నిలబడండి.*
**పడిపో!**

*చిన్నబిడ్డ కొంచెం దూరముగా పడాలి గాని ఎక్కువ దూరంగా కాదు; ఎందుకంటే ఇంకొక రౌండ్ ఉంది.*

సరే, చివరి సారి. కాని ఈ సారి ఒక మెలిక ఉంది. మీరు చూడకుండా మీ కళ్లకు నేను గంతలు కడతాను. నిజంగా నన్ను నమ్మాలి.

*చిన్నబిడ్డ కళ్లకు గంతలు కట్టండి. ఆ చిన్నబిడ్డ ఇంకా కొంచెం దూరం పడునట్లు కొద్దిగా దూరంగా నిలబడండి. మీరు కోరుకుంటే, ఆ బిడ్డను పట్టుకొనుటలో సహాయం చేయమని ఇతరులను కోరండి.*

**పడిపో!**

*చిన్నబిడ్డను పట్టుకోండి.*

నీ సహాయం కొరకు ధన్యవాదములు [చిన్నబిడ్డ పేరు]. పడిపోమని నేను [చిన్నబిడ్డ పేరు] అడిగిన ప్రతిసారి, అతడు/ఆమె ఇంకా కొంచెం దూరం పడ్డారు. ఆఖరిసారి నేను [చిన్నబిడ్డ పేరు] కళ్లకు గంతలు కట్టాను కూడా. కాని నేను అతనిని/ఆమెను పట్టుకుంటాను అనే నమ్మకము అప్పటికే అతడు/ఆమెలో నిర్మించబడింది.

దావీదు విషయములో దేవుడు ఇదే పని చేశాడు. దేవుడు తనను "పట్టుకుంటాడు" అని దావీదు నమ్మాడు! సింహము మరియు ఎలుగుబంటి నుండి దేవుడు దావీదును కాపాడినప్పుడు, దావీదు విశ్వాసము ఎదిగింది! దావీదు దేవుని ఆరాధించి ప్రార్థించుచుండగా, అతని విశ్వాసము మరింత బలపడింది.

మీరు ఆయనను వెదకినట్లయితే, మీ జీవితములో కూడా దేవుడు ఇదే పని చేస్తాడు. మీరు దీనిని ఎలా చేయగలరు? మీ విశ్వాసము ఎదగాలని దేవునికి ప్రార్థించి ఆయనను అడగాలి. మీరు బైబిలు చదివి పాత నిబంధనలో మోషే మరియు అబ్రాహాము, క్రొత్త నిబంధనలో శిష్యుల వంటివారి యొక్క విశ్వాసమును గూర్చి నేర్చుకోవాలి. మీరు దేవుని నమ్మి ఆయనను అనుసరించినప్పుడు, మీ విశ్వాసము బలపడుతుంది. ఒక దినాన మీకు కూడా దావీదు వంటి గొప్ప విశ్వాసము కలుగుతుంది. గొల్యాతును ఎదురించు విశ్వాసము.

మీతో కూడా కొంత సమయము ప్రార్థనలో గడపాలని ఆశించుచున్నాను. మీరు ప్రార్థన చేసి మీ విశ్వాసమును బలపరచమని దేవుని అడగాలని నేను కోరుచున్నాను. ఆయనను నమ్ముటలో మీకు సహాయము చేయమని దేవుని కోరండి. మొదటిగా, మీరు మౌనంగా ప్రార్థన చేయాలని నేను కోరుచున్నాను. తరువాత నేను మనందరి కొరకు ప్రార్థిస్తాను.
*పిల్లలు మౌనముగా ప్రార్థించుటకు అవకాశం ఇవ్వండి. తరువాత వారి కొరకు ప్రార్థించండి.*

దేవా, నీవు నీ నమ్మకత్వమును దావీదుకు చూపించావు. గొల్యాతును జయించే విశ్వాసమును కలిగియుండుటలో ఇది దావీదుకు సహాయం చేసింది. మా జీవితములో నీవు చేయు కార్యములను చూచునట్లు సహాయం చేయుము మరియు అది మమ్మును గొప్ప విశ్వాసములోనికి నడిపించాలి. యేసు నామములో, ఆమెన్.

ఈ రోజుకు మన వద్ద ఉన్న సమయము ఇంతే. మాతో సమయము గడిపినందుకు ధన్యవాదాలు. మనము వెళ్లుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చెబుదాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తం చెయ్యండి.*
*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు